సాక్షి
అనకాపల్లి
ఆదివారం । 14 । ఏప్రిల్ । 2024



వేటకు విరామం

8లో

నేటి అర్ధరాత్రి నుంచి 61 రోజులపాటు చేపల వేటను నిషేధించారు. ఈ కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార భరోసా అందించనుంది.



సహస్ర తులసీదళార్చన

విశాఖ: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు.

గరిష్ఠం/కనిష్ఠం
37.8/24.0

వాతావరణం

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశముందని ఆర్ఏఆర్ఎస్ వాతావరణ విభాగం శాస్త్రవేత్త వి.గౌరి తెలిపారు. ఉక్కపోత కూడా ఉంటుందన్నారు.

● సీఎం పంచాయతీ ఇచ్చారు.. మీరు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయండి

గిరిజనుల వినూత్న నిరసన

రోలుగుంట: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్ల పంచాయతీ శివారు గ్రామాల గిరిజనులు శనివారం నిరసన తెలిపారు. కొండ శిఖరాన ఉండే పీత్రుగెడ్డ, నీళ్లబంద, కొత్త, పాత లోసింగి, అర్ల, గుర్రాల బయిల, తదితర గ్రామాల వారు గతంలో ప్రభుత్వ సేవలు పొందాలంటే కొండ దిగువన 15 కిలోమీటర్ల మేర నడిచి శరభవరం వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్య తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాలకు అనువుగా అర్లను నూతన పంచాయతీగా ఏర్పాటు చేసింది. ఇప్పుడు కార్యక్రమాలన్నీ నూతన పంచాయతీలోనే నిర్వహిస్తున్నందున, ఇక్కడే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. సీఎం పంచాయతీ ఏర్పాటు చేశారు.. ఎన్నికల కమిషన్ పోలింగ్ బూత్ మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవింద ఆధ్వర్యంలో డోలీలతో వారు ఇలా నిరసన తెలిపారు.



నిరసన తెలుపుతున్న గిరిజనులు

ఎన్నికల సిత్రాలు

జగన్‌బాబు కోసం.. మేము సైతం..

తీన్మార్ డ్యాన్సులతో వృద్ధుల ప్రచారం

నక్కపల్లి: అభిమానానికి వయసుతో పనిలేదని నిరూపించారు ఆ ముగ్గురు వృద్ధులు. 'జగన్‌బాబే మా పెద్దకొడుకు. కాలు బయట పెట్టకుండా ఐదేళ్ల నుంచి ఎంచక్కా ఇంటికే పింఛను పంపిస్తున్నాడు. ఆ బాబుకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలం' అనుకుంటున్న దశలో ఎన్నికలు రావడంతో మేము సైతం అంటూ బయల్దేరారు. ఒంట్లో సత్తువ కూడదీసుకుని ముగ్గురు వృద్ధులు మండుటెండను సైతం లెక్కచేయకుండా తీన్మార్ డప్పులకు డ్యాన్సులు చేస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం నక్కపల్లి మండలం గొడిచర్ల గ్రామంలో ఈ సంఘటన జరిగింది. పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తీన్మార్ డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన వృద్ధులు జక్కా నాగేశ్వరరావు, మాడెం సత్యనారాయణ, కొయ్యా సత్యారావులు ఈ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. డ్యాన్స్ చేసి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. జై జగన్.. జై జై జగన్, మళ్లీ జగన్‌బాబే సీఎం కావాలి, మా ఓట్లన్నీ జగన్‌బాబుకే.. అంటూ వారంతా ఎంతో ఉల్లాసంగా ఎన్నికల ప్రచారం చేశారు.



తీన్మార్ వాయిద్యాల నడుమ చిందులేస్తున్న వృద్ధులు నాగేశ్వరరావు, సత్యనారాయణ

సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ

నిరసన జ్వాలలు



విశాఖ ఎన్ఏడీ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిరసన

సాక్షి, విశాఖపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి విజయవాడలో జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనలు వెల్లువెత్తాయి. 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రకు అశేష ఆదరణ వస్తుందనే ఆక్రోశంతో చంద్రబాబు అండ్ కో చేసిన దాడిగా ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలు ఖండిస్తున్నారు. మొన్న బహిరంగ సభలో చంద్రబాబు 'ఏం చేస్తానో నీకు చూపిస్తా' అంటూ బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చాడన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే ఇలాంటి చర్యలు అభిలషణీయం కావని ప్రజా సంఘాలవారు, మేధావులు ఖండిస్తున్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కె.కె.రాజు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్‌గాంధీ ఆధ్వర్యంలో నగరంలో యువత ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

హేయమైన చర్య



విజయవాడలో మేము సిద్ధం బస్సుయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి అత్యంత హేయమైన చర్య. మేము సిద్ధం సభలకు ప్రజల నుంచి వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక పచ్చమూకలు దాడి చేశాయి. వారికి ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు.

–గొలగాని హరి వెంకటకుమారి, మేయర్


విష కూటమి



ప్రజలపై చేసిన దాడిగా పరిగణిస్తున్నాను. ప్రజాక్షేత్రంలో ప్రత్యక్షంగా తలపడే దమ్ములేక పిరికిపందల్లా వెనక నుంచి సీఎంపై దాడి చేశారు. జగనన్నపై కూటమి చేసిన దాడి ఇది. మా నాయకుడిపై దొంగ దాడులకు తెగబడితే చూస్తూ ఊరుకోము.

– వరుదు కల్యాణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు

చిక్కడు.. దొరకడు..



- స్థానికుడైనా అనకాపల్లి ప్రజలకు ఎప్పుడూ దూరమే
- కార్యకర్తలకు అందుబాటులో ఉండని నేతగా అపఖ్యాతి
- ఎన్నికల ముందు అనకాపల్లిలో హడావుడి
- ఆ తరువాత విశాఖలోనే మకాం
- కొణతాలకు సీటు కేటాయింపుపై టీడీపీ, జనసేన కేడర్‌లో అసంతృప్తి
- ఆయన పేరు ఖరారు చేసిన వెంటనే జనసేనకు పరుచూరి రాజీనామా
- ఇప్పటికీ అంటీముట్టనట్లు ఉంటున్న తెలుగుదేశం నేతలు

సాక్షి, అనకాపల్లి: కొణతాల రామకృష్ణ.. ఒకప్పుడు రాష్ట్ర స్థాయి నేతగా గుర్తింపు పొందారు. అనకాపల్లి నుంచి గెలిచి నియోజకవర్గాన్ని గాలికి వదిలేశారు. రాష్ట్ర మంత్రిగా వెలగబెట్టినా ప్రజలనే కాదు.. కనీసం కార్యకర్తలను కూడా పట్టించుకోరని పేరు. ప్రతి చిన్న విషయానికి పార్టీ అధినాయకత్వంపై అలగడం.. కొన్ని వారాలు, నెలల పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం.. సహచర నాయకులు వెళ్లి బుజ్జగించడం.. అప్పట్లో అది నిత్యకృత్యం. 2014లో ఓటమి చవి చూశాక అయిదేళ్ల పాటు బయట కనిపించలేదు. మళ్లీ 2019 ఎన్నికల సమయానికి బయటకు వచ్చి హడావుడి చేయాలని ప్రయత్నించారు. ఈసారి ఏ ఒక్క పార్టీ ఈ నేతను పట్టించుకోలేదు. దీంతో ఇంటికే పరిమితమవ్వాల్సి వచ్చింది. మళ్లీ ఎన్నికలు వచ్చాయి. పాత పార్టీలు పట్టించుకోవని ముందుగానే గ్రహించిన కొణతాల.. ఈసారి ఎటువంటి దశ దిశ లేని జనసేన వైపు అడుగులు వేశారు. రాష్ట్ర స్థాయి నేత అనే భ్రమలో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా వెంటనే జనసేన కండువా కప్పేశారు. అలా చేరారో లేదో.. యథావిధిగా కొద్ది రోజులకే అలక బూనారు. టికెట్‌పై స్పష్టత ఇవ్వలేదని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు విశాఖ పర్యటనకు వస్తున్నా కలవనని చెప్పి ఇంట్లో కూర్చున్నారు. దీంతో నాగబాబు అతని ఇంటికి వెళ్లి బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఆ వెనుకే పవన్ కల్యాణ్ కూడా కొణతాల ఇంటికి వెళ్లి అనకాపల్లి టికెట్‌కు హామీ ఇచ్చేశారు.

ఉత్తరాంధ్ర ప్రయోజనాలు తాకట్టు

ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తానని కొణతాల ఉత్తరాంధ్ర పరిరక్షణ సమితి ప్రారంభించారు. ఇప్పుడు ఎన్నికల్లో టికెట్ కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తే.. న్యాయస్థానాల్లో కేసులు వేయించి అడ్డుకున్న టీడీపీ అధినేత చంద్రబాబుతో ప్రస్తుతం ఆయన చేతులు కలుపుతున్నారు. విశాఖ వద్దు.. అమరావతే ముద్దు అంటున్న జనసేన పార్టీలో చేరి, టికెట్ సంపాదించారు. ఉత్తరాంధ్ర పరిరక్షణ సమితిని పాడె ఎక్కించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు బీజం వేసిన బీజేపీతో జతకట్టి కూటమిలో చేరారు. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేయకుండా నీరుగారుస్తున్న ఆ పార్టీతో నిస్సిగ్గుగా చేతులు కలిపారు. రాజకీయంగా భూస్థాపితం కావడం వల్లే చంద్రబాబు వద్ద కొణతాల ఉత్తరాంధ్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారని ఈ ప్రాంత ప్రజా నాయకులు, మేధావులు విమర్శిస్తున్నారు.

అనకాపల్లికి ఏం చేశారు?

సుదీర్ఘకాలం పాటు రాజకీయాల్లో వివిధ పదవులు నిర్వహించినప్పటికీ సొంత నియోజకవర్గ ప్రజల కోసం కొణతాల చేసిందేమీ లేదన్న విమర్శను మూటగట్టుకున్నారు. ప్రజలే కాదు సామాన్య కార్యకర్తలు సైతం ఆయన్ను కలవాలంటే చాలా కష్టమే. తన ప్రాంత ప్రయోజనాల కోసం తాడోపేడో తేల్చుకుందామన్నంత కమిట్‌మెంట్ ఆయనలో ఎప్పుడూ కనిపించదు. అందుకే రాజకీయాల్లో అంత సీనియర్ అయినప్పటికీ తనకంటూ ముద్ర వేసుకోలేకపోయారు.

కొణతాల కోసం జనసేన కనుమరుగు

కొణతాల పుణ్యమాని జనసేన నాయకుడు పరుచూరి భాస్కరరావు వర్గీయులు బీజేపీలో చేరారు. ఇప్పటికీ కూటమి నుంచి పీలా గోవిందు, పరుచూరి, దాడి వీరభద్రరావులు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే వచ్చారు. అధిష్టానం ఆదేశాల మేరకు కొణతాలకు మద్దతు ఇస్తామని చెప్పినప్పటికీ.. అందుకు వారికి మనస్కరించడం లేదు. తాజాగా పవన్ కల్యాణ్ వారాహి యాత్రకు సైతం దాడి, ఆయన తనయుడు డుమ్మాకొట్టారు. చివరకు కొణతాల కోసం జిల్లాలో జనసేన కనుమరుగయ్యే ప్రమాదం కనిపిస్తోంది.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



తాండవ చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

పాయకరావుపేట: ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఆదేశించారు. శనివారం ఆయన తాండవ పోలీసు చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు డబ్బు, మద్యం, ఇతర ఉచిత కానుకల పంపిణీ అరికట్టేందుకు చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. గ్రామాల్లో గొడవలు, అల్లర్లకు దూరంగా ఉంటూ సోదరభావంతో మెలగాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరూ సహకరించాలని, జిల్లా పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆయన వెంట అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, నర్సీపట్నం డీఎస్పీ జి.ఆర్.ఆర్ మోహన్, ఎస్బీ డీఎస్పీ అప్పారావు, పాయకరావుపేట ఇన్‌స్పెక్టర్ పి.అప్పలరాజు, ఇతర అధికారులు ఉన్నారు.

● తంతడి తీరంలో భారీ తిమింగలం

అచ్యుతాపురం: అచ్యుతాపురం మండలంలోని తంతడి శివారు వాడపాలెం తీరానికి శనివారం తిమింగలం కొట్టుకొచ్చింది. తిమింగలం రెక్క, తోక భాగాల్లో కొద్దిపాటి గాయాలు కావడంతో ఈదలేక ఒడ్డుకు చేరినట్లుగా మత్స్యకారులు గుర్తించారు. పలువురు మత్స్యకారులు శ్రమించి తిమింగలాన్ని సముద్రంలోకి పంపించారు. సుమారు 18 అడుగుల పొడవున్న దీని బరువు 5 టన్నుల వరకూ ఉంటుందని అంచనా.



తంతడి తీరానికి కొట్టుకొచ్చిన తిమింగలం

ఎంపీ కార్యాలయం ప్రారంభం నేడు

తుమ్మపాల: పట్టణంలోని వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ భవనంలో (ప్రస్తుత ఎంపీ ఆఫీస్ పక్కన) వైఎస్సార్‌సీపీ ఎంపీ కార్యాలయాన్ని ఈనెల 14న ప్రారంభించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ హాజరవుతారన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీ, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

టీడీపీకి షాక్



ఎమ్మెల్యే గణేష్‌తో పార్టీలో చేరిన టీడీపీ కుటుంబాలు

నర్సీపట్నం: నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు పెరిగాయి. గొలుగొండ మండలం పాతమల్లంపేటకు చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ దుల్లా రాజుబాబు, వార్డు మెంబరు మాసర్ల అచ్చిలు, డి.నానిబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ అడ్డూరి కొండబాబు, మాజీ వార్డు మెంబరు బిడజాన శ్రీను, మాకిరెడ్డి నూకరాజు, ఎం.అప్పలనాయుడు, పచ్చాడ చంటమ్మ, రాయపురెడ్డి అజయ్, కోటా లోవరాజు, ఉల్లి సింహాచలం, వాడపల్లి రాజుకుమార్, పల్లిరాజుబాబు, సెగ్గె సింహాచలం, మారుకొండ లోవ వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.


వైఎస్సార్‌సీపీలో చేరికల వెల్లువ

చోడవరం: తెలుగుదేశం పార్టీకి గట్టి షాక్ తగిలింది. చోడవరం మండలం ముద్దుర్తి గ్రామ మాజీ సర్పంచ్ నంబారు గోవింద్, నంబారు అమ్మాజీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన పార్టీ నాయకులతో ప్రభుత్వ విప్ చర్చించి పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించారు. అందరూ కలసి పార్టీ విజయానికి కృషి చేయాల్సిందిగా సూచించారు. బుచ్చియ్యపేట, చోడవరం మండలాల అధ్యక్షులు జోగా కొండబాబు, దొడ్డి వెంకటరావు, సీనియర్ నాయకులు శరగడం సిమ్మినాయుడు, మొల్లి సోమునాయుడు, ముద్దుర్తి ఎంపీటీసీ పల్లా రమణ, విశాఖ డెయిరీ పాల సొసైటీ అధ్యక్షుడు బుద్ధల నాగరాజు, నాయకులు మోసూరి శ్రీనివాసరావు, బోడి సూరిబాబు, బోడి అప్పలస్వామినాయుడు, మల్లపురెడ్డి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బోరా రమేష్, సిగిరెడ్ల శ్రీనివాసరావు, గొర్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

తెలుగుదేశానికి తుడుం దెబ్బ!



- అల్లూరి జిల్లాలో తుడిచి పెట్టేస్తామని గిరిజనుల హెచ్చరికలు
- మేమంటే అంత అలుసా అని మండిపాటు
- నమ్మించి మోసం చేశారని ఆవేదన
- పోటీలో నిలవనున్న గిడ్డి ఈశ్వరి, దొన్నుదొర, అబ్రహం
- అదే దారిలో రాజేశ్వరి

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీకి గిరిజన అభ్యర్థుల నుంచి గట్టి దెబ్బ తగలనుంది. అల్లూరి జిల్లాలో పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల్లో రెబల్ అభ్యర్థులు బరిలో నిలవనున్నారు. ఇప్పటికే పాడేరు నుంచి గిడ్డి ఈశ్వరి, అరకు నుంచి దొన్నుదొర, అబ్రహంలు పోటీలో ఉంటామని ప్రకటించారు. అదే దారిలో రంపచోడవరం నియోజకవర్గం నుంచి వంతల రాజేశ్వరి కూడా రెబల్ అభ్యర్థిగా బరిలో దిగేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. గిరిజనులను మోసం చేసిన తెలుగుదేశం పార్టీని అల్లూరి జిల్లాలో తుడిచి పెట్టేస్తామని హెచ్చరిస్తున్నారు. గిరిజనులంటే చిన్నచూపు ఉన్న తెలుగుదేశం పార్టీకి తమ సత్తా చాటుతామని.. నిన్ను నమ్మం బాబూ అంటూ ఎక్కడికక్కడ తీర్మానాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో అల్లూరి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ ఓటమిని చవిచూసింది. ఎంపీ ఎన్నికల్లో కూడా నామరూపాలు లేకుండా పోయింది. వచ్చే ఎన్నికల్లో మరింత గట్టిగా తెలుగుదేశం పార్టీకి తుడుం దెబ్బ రుచి చూపిస్తామని గిరిజనులు ఘంటాపథంగా హెచ్చరిస్తున్నారు.

పార్టీలు మారినా ఫాయిదా లేదు..!

వాస్తవానికి 2014 ఎన్నికల్లో పాడేరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గిడ్డి ఈశ్వరి.. చంద్రబాబు వలలో చిక్కుకుని వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరారు. ఇక అరకు నుంచి గెలిచిన కిడారి సర్వేశ్వరరావు కూడా చంద్రబాబు మాటల మాయలో పడి పార్టీ మారారు. రంపచోడవరం ఎమ్మెల్యే రాజేశ్వరి కూడా అదే దారిలో వెళ్లారు. అయితే, ఈ దఫా ఎన్నికల్లో వీరిలో ఇద్దరికీ పక్కా సీటు అని చంద్రబాబు నమ్మించారు. పాడేరు నుంచి గిడ్డి ఈశ్వరి పక్కాగా పోటీలో ఉంటానని నమ్మారు. ఇక రంపచోడవరం నుంచి రాజేశ్వరి కూడా తనకు ఎదురులేదని భావించారు. పార్టీ మారి వచ్చిన తమకు గౌరవం దక్కుతుందని ఊహించుకున్నారు. అరకు నుంచి దొన్నుదొరను అభ్యర్థిగా కూడా బహిరంగ సభ పెట్టి మరీ బాబు ప్రకటించారు. అయితే, తీరా ఎన్నికలు వచ్చే సమయానికి అరకు సీటును బీజేపీకి కేటాయించిన చంద్రబాబు.. మిగిలిన రెండు సీట్లలో కూడా తనను నమ్మి పార్టీ మారి వచ్చిన వారికి మొండిచేయి చూపారు. తమకు విలువ లేకుండా పోయిందని వారంతా మరింత కోపంతో రగిలిపోతున్నారు. నమ్మించి మోసం చేసిన బాబుకు తమ సత్తా చాటుతామని హెచ్చరిస్తున్నారు.

నామరూపాలు లేకుండా చేస్తాం...!

అల్లూరి జిల్లాలో గత ఎన్నికల్లో ఒక్క సీటునూ టీడీపీ దక్కించుకోలేదు. అరకు ఎంపీతో పాటు పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాలన్నింటిలోనూ ఓటమి చవిచూసింది. ఈ దఫా ఎన్నికల్లో ఎక్కడో ఒక్క సీటులోనైనా బోణీ చేయాలని భావించిన టీడీపీ అరకు నుంచి ముందుగానే దొన్నుదొరకు సీటు ఇస్తున్నట్టు ప్రకటించింది. దొన్నుదొరకు సీటు ఇవ్వడాన్ని వ్యతిరేకించిన ఆ పార్టీ మరో నేత అబ్రహం రెబల్‌గా బరిలో ఉంటానని ప్రకటించారు. అయితే, తీరా షెడ్యూల్ వచ్చిన తర్వాత ఆ సీటును కూడా బీజేపీకి కేటాయించారు. ఈ నేపథ్యంలో అరకు నుంచి అటు అబ్రహంకు తోడు దొన్నుదొర కూడా చంద్రబాబు వ్యవహారశైలిపై మండిపడుతూ బరిలో ఉండనున్నట్టు ప్రకటించారు. నమ్మించి మోసం చేసిన చంద్రబాబును ఏజెన్సీ ప్రాంతాల్లో నామరూపాలు లేకుండా చేస్తామని గిడ్డి ఈశ్వరి శపథం చేస్తున్నారు. మరోవైపు సీటు కోల్పోయి కన్నీరు పెట్టుకున్న రంపచోడవరం నియోజకవర్గం నుంచి రాజేశ్వరి కూడా తమ సత్తా చూపి ఏజెన్సీల్లో సైకిల్ పార్టీకి సీటు లేకుండా చేస్తామని పేర్కొంటున్నారు. మొత్తంగా అల్లూరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి రెబల్ అభ్యర్థుల బెడద వెంటాడుతోంది.

నేడు చంద్రబాబు విశాఖ రాక

మహారాణిపేట : టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదివారం విశాఖ వస్తున్నారు. ప్రజాగళం మూడో దశలో భాగంగా మధ్యాహ్నం 3 గంటలకు పాయకరావుపేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో గాజువాక వస్తారు. రాత్రి 7 గంటలకు గాజువాకలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. బహిరంగ సభ తర్వాత విమానంలో చంద్రబాబు తిరిగి హైదరాబాద్ వెళ్తారు.

క్లుప్తంగా

వాహన తనిఖీల్లో రూ.5 లక్షల స్వాధీనం

కశింకోట: మండలంలోని తాళ్లపాలెం సంత వద్ద ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.5 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. బృందం అధికారి తుమ్మల జయలక్ష్మణ్ జగదీష్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, విశాఖపట్నానికి చెందిన వ్యక్తి నర్సీపట్నం వైపు కారులో వెళ్తుండగా తనిఖీ చేశారు. అందులో రూ.5 లక్షలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. దీన్ని అనకాపల్లి ట్రెజరీకి అప్పగించినట్లు అధికారి తెలిపారు. దీనిపై తదుపరి విచారణ చేపట్టి అక్రమ తరలింపుగా నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. శనివారం కూడా తనిఖీలు నిర్వహించారు.

వేటకు విరామం

- నేటి అర్ధరాత్రి నుంచి జూన్ 14 వరకు నిషేధం
- చేపల సంతానోత్పత్తి,అభివృద్ధికి విఘాతం కాకుండా ఉండేందుకు నిర్ణయం
- జిల్లాలో వేటకు దూరం కానున్న 12వేల మంది మత్స్యకారులు

అచ్యుతాపురం: చేపల పునరుత్పత్తి సమయంలో వాటి సంరక్షణకు ఏటా 61 రోజుల పాటు వేటను ప్రభుత్వం నిషేధిస్తుంది. ఈ క్రమంలో జిల్లాలో ఈనెల 14 అర్ధ రాత్రి నుంచి జూన్ 14 వరకు చేపల వేటకు విరామం ప్రకటించింది. ఈ కాలంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిధిలో 73 కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది. తీరంలో ఆరు మండలాల పరిధిలోని 31 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. 12 వేల మత్స్యకార కుటుంబాలు కేవలం చేపల వేట, విక్రయంపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. వేట విరామ సమయంలో మత్స్యకారులు బోట్లకు మరమ్మతులు, వలలు అల్లుకోవడం తదితర పనులు చేస్తారు.

రూ.10 వేలు భృతి : వేట విరామ సమయంలో మత్స్యకారులను ఆదుకునేందుకు వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్ మత్స్యకార భరోసా పేరుతో ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున అందిస్తోంది. జిల్లాలో సుమారు 12వేల మందికి ఈ ఏడాది మత్స్యకార భరోసా అందించనున్నారు. మత్స్యకారులకు డీజిల్‌ను సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తోంది. మత్స్యకారులకు ఆర్థికంగా మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆంధ్రా ఫిష్ వంటి కార్యక్రమాలను అమల్లోకి తీసుకొచ్చింది. తద్వారా చేపలకు మంచి డిమండ్ కూడా పెరిగింది. పూడిమడక వద్ద ఫిషింగ్ హార్బర్‌కు రూ.393 కోట్లు మంజూరు చేసింది. నక్కపల్లి మండలంలో రాజయ్యపేట, దొండవాకల్లో ఫిష్ ల్యాండ్ జెట్టీలను ఏర్పాటు చేయనుంది. రాజయ్యపేటకు రూ.27 కోట్లు, దొండవాకకు 25 కోట్లు మంజూరు చేసింది.

మత్స్యకారులకు ప్రభుత్వం అండ

ఈ ఏడాది పన్నెండు వేల మందికి మత్స్యకార భరోసాను అందించనున్నాం. గత ఏడాది అనకాపల్లి జిల్లాలో 11,116 మంది ఖాతాల్లో మత్స్యకార భరోసా నగదును జమచేశాం. జిల్లాలో ఒక ఫిషింగ్ హార్బర్, రెండు ఫిష్ ల్యాండ్ జెట్టీలను నిర్మించనున్నారు. దీంతో మత్స్యకారులకు మంచి రోజులు రానున్నాయి.వేట సమయంలో ప్రకృతి వైపరీత్యాల పట్ల మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి.

– ప్రసాదరావు, జిల్లా మత్స్యశాఖాధికారి



చేపల మూటను తీసుకువెళుతున్న మత్స్యకారులు(ఫైల్)



రూ.10 వేల హామీపై వలంటీర్ల మండిపాటు

కోటవురట్ల/రోలుగుంట/మునగపాక:

కూటమి అధికారంలోకివస్తే తమకు రూ.10 వేల వేతనం ఇస్తానంటున్న చంద్రబాబు మాటల్ని నమ్మబోమని వలంటీర్లు అంటున్నారు. వైఎస్సార్‌సీపీ ఇచ్చిన మొత్తం కంటే ఎక్కువ ఇస్తామని మభ్యపెట్టడం చంద్రబాబు రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని వారు చెబుతున్నారు. ఇప్పటి వరకు తమను ఇష్టమొచ్చినట్టు దూషించిన నోటితోనే ఇప్పుడు పొగుడుతుంటే ఎలా నమ్ముతామని, తామే కాదు రాష్ట్ర ప్రజలెవరూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను విశ్వసించరని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంటే రాష్ట్ర ప్రజలంతా ఉన్నారని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ఎదురుచూస్తున్నారని, తాము కూడా ఆ దిశగా కృషి చేస్తామని వలంటీర్లు చెబుతున్నారు.

మాపై ఇంత అభిమానమెందుకు బాబూ..



మాపై చంద్రబాబు చూపిస్తున్న అభిమానాన్ని తట్టుకోలేకపోతున్నాం. ఒక్కసారిగా మా మీద ఇంత ప్రేమ ఎందుకు కలిగిందో అర్థం కావడంలేదు. ఏదేమైనా చంద్రబాబులో వచ్చిన ఈ మార్పును చూస్తే గత ఎన్నికల్లో ఇచ్చిన బూటకపు హామీలు గుర్తుకొస్తున్నాయి. చంద్రబాబు ఎవరినైనా మాయ చేయగలరన్న విషయం రాష్ట్రంలోని అందరికీ తెలుసు. మిమ్మల్ని నమ్మడానికి మేం గొర్రెలం కాదు. మొన్నటి వరకు మాపై ఎన్నో అబాండాలు వేసి అవమానించావు. నోటికొచ్చినట్టు మాట్లాడావు. ఆ మాటలన్నీ మా మనసులను ఎంతో గాయపరిచినా జగనన్న కోసం ఓర్చుకున్నాం. నువ్వు మాకొద్దు. నీ రూ.పదివేలూ అసలేవద్దు.

– దండు సంతోష్‌కుమార్, మాజీ వలంటీర్, యండపల్లి, కోటవురట్ల మండలం

మాయమాటలు నమ్మం బాబూ



చంద్రబాబు మాయ మాటలు నమ్మలేం. సాధారణ కుటుంబానికి చెందిన తాను వలంటీరుగా 50 కుటుంబాలవారికి పార్టీలకతీతంగా సేవలందించి మన్ననలు పొందాను. ప్రజలు కూడా సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వలంటీర్ వ్యవస్థాపకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని దేవుడిగా కొలుస్తున్నారు. ఇది రుచించని చంద్రబాబునాయుడు పవన్ కల్యాణ్‌తో కలసి ఫిర్యాదు చేసి సేవల నుంచి తొలగించారు. ఇప్పుడేమో వలంటర్లకు వృత్తి రేకిని కాదంటున్నాడు. ఎలా నమ్మాలి. రూ.10 వేలకు వేతనం పెంచుతానంటున్నారు, మాకు జీతం పెంచడం కాదు, చంద్రబాబు అబద్ధాలు మానకోవాలి. మాట తప్పని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రి చేసుకుంటాం. వైఎస్సార్‌పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలుపించుకుంటాం.

–నరకాపు సత్యవతి, మాజీ వలంటీరు, కొవ్వూరు, రోలుగుంట

సవతి ప్రేమ చూపుతున్నారు



మోసపూరిత వాగ్దానాలు చేయడంలో చంద్రబాబును మించిన నాయకుడు దేశంలో మరెవరూ ఉండరు. మొదటి నుంచి వలంటీర్లపై తప్పుడు ప్రచారం చేసిన చంద్రబాబు ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదని తెలుసుకొని వలంటీర్లపై సవతి ప్రేమ చూపుతున్నారు. వలంటీర్లకు నెలకు రూ.10వేలు ఇస్తానంటూ నమ్మబలికేందుకు యత్నిస్తున్నారు. చంద్రబాబు మాయ మాటలను నమ్మే పరిస్థితుల్లో వలంటీర్లు లేరు. మాకు ప్రజల్లో గుర్తింపు తీసుకువచ్చిన జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ గెలిపించుకుంటాం.

–కాండ్రేగుల లీలా రమ్య, మాజీ వలంటీర్, తిమ్మరాజుపేట, మునగపాక

బీజేపీకి షాక్..

- పార్టీ వీడిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, 50 కుటుంబాలు
- సీఎం రమేష్ తగిన ప్రాధాన్యత కల్పించ లేదనే వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

సాక్షి, అనకాపల్లి: అనకాపల్లిలో బీజేపీకి షాక్ తగిలింది. ఆపార్టీ నుంచి పెద్దఎత్తున నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. మొదటి నుంచి బీజేపీ బలోపేతానికి కృషిచేస్తున్న తమకు అనకాపల్లి ఎంపీఅభ్యర్థి సీఎం రమేష్ తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు పార్టీ మారారు. అనకాపల్లిలో బీజేపీ పూర్తిగా ఖాళీ కానుందని వారు చెబుతున్నారు. గురువారం తుమ్మపాలలో ఆపార్టీ రాష్ట్రకార్యదర్శి కొలపర్తి శ్రీను, ఓబీసీ రాష్ట్రకార్యదర్శి అలమండ శ్రీను, రాష్ట్రకార్యవర్గ సభ్యులు నీలగిరి వరహాలు, ఏడిద మహేష్, పీజే నూకరాజుతో పాటు 50 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. అదేవిధంగా టీడీపీ రాష్ట్ర నాయకులు కొణతాల శ్రీను, చదరం నూకరాజు, పీలా శ్రీనుతో పాటు మరికొంతమందికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేఅభ్యర్థి మలసాలభరత్‌కుమార్, ఎంపీ బీవీ.సత్యవతి పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొలపర్తి శ్రీను మాట్లాడు తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చూసి వైఎస్సార్‌సీపీలోకి చేరినట్టు చెప్పారు.15ఏళ్లుగా బీజేపీలో ఉన్నానని, వైఎస్సార్‌సీపీ ఐదేళ్లపాలనలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చేసి పార్టీలోకి చేరినట్టు చెప్పారు.



వైఎస్సార్‌సీపీలోకి చేరిన బీజేపీ, టీడీపీ నాయకులను ఆహ్వానిస్తున్న మలసాల భరత్‌కుమార్, ఎంపీ సత్యవతి

టీడీపీకి మాజీ సర్పంచ్‌లు, వైస్ ఎంపీపీ గుడ్‌బై



మాజీ సర్పంచ్ చిన్నారావు, మంగమాంబలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ వైస్ ఎంపీపీ సుబ్బయ్యతాత

- వ్యాపారవేత్త కొండబాబు సహా మరో 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

నక్కపల్లి: మండలంలో గొడిచర్లలో తెలుగుదేశం పార్టీకి గట్టి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్‌లు రాపర్తి చిన్నారావు, రాపర్తి మంగమాంబ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు నల్లల వెంకటసుబ్బారావు (సుబ్బయ్యతాత), వ్యాపార వేత్త మోటుమర్రి వెంకటరమణ(కొండబాబు) ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ వీసం రామకృష్ణ, పార్టీ మండలాధ్యక్షుడు శీరం నర్సింహమూర్తిల సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. వీరితోపాటు మొల్లి కొండబాబు, మామిడి సత్యనారాయణ తదితరులు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. మొత్తమ్మీద 50 కుటుంబాల వరకు వైఎస్సార్ సీపీలో చేరినట్లేనని పార్టీ శ్రేణులు తెలిపాయి. రాపర్తి చిన్నారావు, మంగమాంబ గతంలో పదేళ్లపాటు గొడిచర్ల గ్రామానికి సర్పంచ్‌గా పనిచేశారు. సుబ్బయ్యతాత టీడీపీ హయాంలో వైస్ ఎంపీపీగా వ్యవహరించారు. మోటుమర్రి కొండబాబు పార్టీ సీనియర్ నాయకుడిగా సేవలందించారు. వీరి రాకతో గొడిచర్లలో అధికార పార్టీ మరింత బలపడింది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిందని, ప్రజల్లో మంచి ఆదరణ పొందుతోందని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. రోజుకొక మాట చెబుతూ నిలకడలేని స్వభావిగా ప్రజల్లో అపనమ్మకం ఏర్పడిందన్నారు. సర్పంచ్ అల్లు పార్వతీరమణ, ఎంపీటీసీ నిట్ల దేవి గోవిందు, మాజీ సర్పంచ్ రాపర్తి వీరభద్రరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు పాపారావు, తాతారావు పాల్గొన్నారు.

రమణ @ 973

- ఇంటర్ ఫలితాల్లో మెరిసిన అనాథ బాలుడు



తుమ్మపాల: పట్టుదలతో పైకి రావాలనే తపన ఉంటే అవరోధాలు ఎన్నయినా అధిగమించవచ్చని నిరూపించాడు ఇంటర్ విద్యార్థి భర్నికాన రమణ. ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ఎంపీసీలో 973/1000 మార్కులు సాధించి, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. బుచ్చెయ్యపేట మండలం ఆర్.శివరాంపురం గ్రామానికి చెందిన భర్నికాన రమణకు తల్లిదండ్రులులేరు.పట్టణంలోని గవరపాలెం బీసీ బాయ్స్ హాస్టల్లో ఉంటూ స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. రమణ చదువుకుఅవసరమైన ప్రోత్సాహాన్ని ప్రముఖహోమియో వైద్యులు డాక్టర్ బి. శ్రీధర్ అందిస్తున్నారు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రమణ ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించాడు. దీంతో ఆయన రమణను అభినందించారు. రమణ ఉన్నత చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఏఎంఏఎల్ కళాశాల యాజమాన్యం రమణను అభినందించింది.

నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పుత్రశోకం



మృతుడు షేర్(ఫైల్)

నర్సీపట్నం: మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మికి పుత్రశోకం కలిగింది. 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడు షేర్(36)ను విశాఖలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు. ఇద్దరు కుమారుల్లో పెద్దవాడు చైర్‌పర్సన్‌కు వెన్నుదన్నుగా ఉండేవాడు. అతడు ఆకస్మిక మరణంతో కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివారం పెదబొడ్డేపల్లిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

15న భవిష్యత్ కార్యాచరణ

- మాడుగుల మాజీ ఎమ్మెల్యే రామానాయుడు

చీడికాడ: మాడుగులటికెట్ మార్పుపై అధిష్టానం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని, మరొకమారు పునరాలోచించాలని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. శనివారం సాయంత్రం ఆయన తన స్వగ్రామం అప్పలరాజుపురంలో నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేలు చెప్పిన బలమైన వ్యక్తికి మాడుగుల టికెట్ కేటాయించకుండా పార్టీతో ఎటువంటి సంబంధంలేని, ఎత్తులు వేసే నాయకుడికి కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధిష్టానం మార్పు నిర్ణయం తీసుకోకుంటే, ఈనెల15న తురువోలు బహిరంగ సభలో తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు.

క్లుప్తంగా

ధ్యాన వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



కశింకోట: కశింకోటలోని ధ్యాన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి మూల విరాట్‌ను పుష్పమాలలు, తులసి మాలలు, వజ్ర కవచం, ఆభరణాలతో అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. ఆలయ అర్చకుడు రేజేటి రామచరణాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

ఇంటర్ విద్యార్థులకు అభినందన

తుమ్మపాల: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్ రాధిక తెలిపారు. కళాశాలలో ఇంటర్ ఫలితాలు గతేడాది 30శాతం కాగా ఈ ఏడాది 50 శాతానికి పెరిగిందన్నారు. కళాశాలలో ఇంటర్ సెకండియర్ సీఈసీ విద్యార్థి చీపురుపల్లి సాయి 844/1000, బైపీసీలో పి.వినీత్ 796, ఎంపీసీ నాయుడుబాబు 785 మార్కులు సాధించారన్నారు. ఫస్టియర్‌లో సీఈసీ విద్యార్థి ఎ.లక్ష్మణ 355/500, ఎంపీసీలో నక్కా శ్రీను 376 సాధించారని ఆమె తెలిపారు. విద్యార్థులను ఆమె శనివారం అభినందించారు.

పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి నేడు

కశింకోట: కశింకోట పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 8 గంటలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కె. రమేష్ తెలిపారు. సర్పంచ్ మంత్రి జయరజని అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి పంచాయతీ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది హాజరు కావాలని కోరారు.

సీఎం రమేష్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

అనకాపల్లి : ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌పై చర్యలు తసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ఓ ప్రకటనలో కోరారు. చోడవరంలో జీఎస్టీ అధికారులపై ప్రతాపం చూపారని, ప్రశాంతమైన అనకాపల్లి జిల్లాలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు ఆయన తెలిపారు. మునగపాకలో అధికారులు ఎన్నికల వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో సీఎం రమేష్ వాహనానికి అనుమతి లేదని సీజ్ చేశారన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 3,237 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,800	4,420
మొదటి రకం	3,560	4,390
రెండో రకం	3,440	3,150
మూడోరకం	3,300	3450

అనకాపల్లి సినిమాలు


లవ్‌గురు	: రాజా
శ్రీరంగ నీతులు	: సత్యనారాయణస్క్రీన్-1
ఐమాక్స్	: సత్యనారాయణస్క్రీన్-2
గీతాంజలి	: షిర్డిసాయి
ఫ్యామిలీ స్టార్	: పర్తిసాయి
మంజుమ్మెల్ బాయ్స్	: వెంకటేశ్వర
డియర్	: శ్రీసత్య
డీజే టిల్లు-2	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 40 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-4 యూనిట్లు, ఏ నెగెటివ్-2 యూనిట్లు, బీ పాజిటివ్-14 యూనిట్లు, బీ నెగెటివ్-2 యూనిట్లు, ఓ పాజిటివ్-18 యూనిట్లు, ఓ నెగెటివ్-2 యూనిట్లు, ఏబీ పాజిటివ్-1 యూనిట్, ఏబీ నెగెటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (9703619706) నంబరును సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 350 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 315 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ(08924223595)ని సంప్రదించవచ్చు.



గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాక్షాత్కరింపజేశారు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలోనే గ్రామాల రూపురేఖలు ఎంతగానో మారాయి. ప్రభుత్వ అధికారులు గ్రామాల చుట్టూ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకునే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారు. అవి సత్ఫలితాలిచ్చాయి. వాటికి నిదర్శనంగా అక్కిరెడ్డిపాలెం పంచాయతీ అభివృద్ధి బాటలో నడిచింది.

పల్లెసీమలు.. ప్రగతి సిరులు



అక్కిరెడ్డిపాలెం సచివాలయ భవనం



తారక రామారావు కాలనీ ఎలిమెంట్రీ స్కూలు



శీరెంశెట్టిపాలెం రహదారి

- రూ. 8 కోట్లతో అక్కిరెడ్డిపాలెం పంచాయతీ అభివృద్ధి
- సీసీ రోడ్లు, పాఠశాలలు, మంచినీటి సదుపాయం ఏర్పాటు
- ఇంతటి అభివృద్ధి మునుపెన్నడూ చూడలేదంటున్న ప్రజలు

అనకాపల్లి : మండలంలో అక్కిరెడ్డిపాలెం పంచాయతీ అభివృద్ధి బాట పట్టింది. ఈ పంచాయతీ పరిధిలో తారకరామారావు కాలనీ, గణేష్‌నగర్, శీరంశెట్టివాని పాలెం, పాత అక్కిరెడ్డిపాలెం, అక్కిరెడ్డిపాలెం, మెట్టమీద కాలనీల్లో సుమారు 4 వేల మంది ప్రజలు జీవిస్తున్నారు. అనకాపల్లి – లంకెలపాలెం జాతీయ రహదారి మారేడిపూడి నుంచి అక్కిరెడ్డిపాలెం పంచాయతీకి 4 కిలోమీటర్లు ఉంటుంది. అక్కిరెడ్డిపాలెం నుంచి అనకాపల్లి పట్టణానికి సుమారు 5 కిలోమీటర్ల దూరం ఉంటుంది. గత ప్రభుత్వంలో ఈ పంచాయతీని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మారేడుపూడి కాలనీ నుండి అక్కిరెడ్డిపాలెం రావాలంటే ప్రజలు నరకం చూసేవారు. శిథిలమైన ఈ దారిలో ప్రయాణం అసాధ్యంగా ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారేడిపూడి కాలనీ నుంచి శీరంశెట్టివానిపాలెం వరకు రూ. 2 కోట్లతో సీసీ రోడ్డు నిర్మించి సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయడంతో రాకపోకలు సులువయ్యాయి. శీరంశెట్టివానిపాలెంలోని పురాతన శివాలయానికి విశాఖ ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకుంటారు. పంచాయతీ పరిధిలో ఎక్కువగా వ్యవసాయ కూలీలే ఉండడంతో వ్యవసాయంతో పాటు కాయగూరలు ఎక్కువగా పండించి అనకాపల్లి మార్కెట్లో విక్రయిస్తుంటారు. పంచాయతీని సుమారు రూ. 8 కోట్లతో అభివృద్ధి చేశారు.



గణేష్‌నగర్ సీసీ రోడ్డు

జగనన్న పాలన అద్భుతం..



గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ ప్రభుత్వంలో మా గ్రామాలు బాగా అభివృద్ధి చెందాయి. పంచాయతీ పరిధిలో ఎక్కువగా వ్యవసాయ కూలీలు జీవిస్తున్నారు. కొద్దిపాటి వరితో పాటు, ఎక్కువగా కూరగాయాలు పండిస్తారు. ఏ ప్రభుత్వంలో కూడా మా గ్రామాన్ని ఇంత బాగా అభివృద్ధి చేయలేదు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరికీ అందాయి. జగనన్న పాలన అద్భుతం.

– ఎస్.లక్ష్మి, తారక రామారావు కాలనీ

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం..



సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్, తాగునీటి ట్యాంకు ఏర్పాటుతో ప్రతి అవసరం ఊర్లోనే తీరుతోంది. గతంలో మా పిల్లల సర్టిఫికెట్లకు పట్టణంలో అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. నేడు సచివాలయం ద్వారానే అన్ని పనులు జరిగిపోతున్నాయి. పేదలకు మేలు జరుగుతోంది. మేమంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– ఎ. అప్పారావు, అక్కిరెడ్డిపాలెం

పరవళ్లు తొక్కిన సంక్షేమం, చేతికందిన లబ్ధి

పంచాయతీ పరిధిలోని ప్రజలకు వివిధ పథకాల రూపంలో ఏకంగా రూ.18,95,41,300 లబ్ధి చేకూరింది. ఇందులో డీబీటీ నాన్ డీబీటీ పద్ధతి ద్వారా రూ.4,69,45,900 అందజేశారు.

- రూ.74 లక్షలతో గణేష్ నగర్ నుంచి తారక రామారావు కాలనీ వరకు సీసీ రోడ్లు నిర్మించారు
- రూ. 2.25 కోట్లతో తారక రామారావు కాలనీలో నిర్మాణ దశలో హైస్కూల్
- రూ.30 లక్షలతో అక్కిరెడ్డిపాలెం నుంచి శీరంశెట్టిపాలెం వరకు రహదారి నిర్మాణం
- రూ.20 లక్షలతో తారక రామారావు కాలనీలో నాడు - నేడు పథకంలో ఎలిమెంట్రీ స్కూల్ అభివృద్ధి
- రూ.15 లక్షలతో మెట్టమీద కాలనీలో పరిధిలో నివసించే ప్రజల అవసరార్థం తాగునీటి ట్యాంక్ నిర్మాణం
- రూ.70 లక్షలతో పంచాయతీ పరిధిలో డ్రైనేజీల నిర్మాణం.

19న నృసింహుని తిరు కల్యాణం

అనకాపల్లి: స్థానిక గవరపాలెం దిబ్బవీధి కొబ్బరి తోటలోని వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో 19న స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం జరిపిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు శనివారం తెలిపారు. ఆ రోజు రాత్రి 7 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి పరిణయ వేడుక జరుగుతుందన్నారు. మే 10న చందన మహోత్సవం ఉంటుందని, ఆ రోజు భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పిస్తామని తెలియజేశారు.

నేడు పార్కుల్లో పక్షులకు ఆహారం, నీరు అందజేత

అనకాపల్లి : గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్కుల్లో ఆదివారం ఉదయం 8 గంటలకు పక్షులకు వరి కంకులు, మట్టి పాత్రల్లో నీరు, గూళ్ల ఏర్పాటు చేయనున్నట్లు గ్రీన్‌క్లబ్ వ్యవస్థాపకుడు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతరించిపోతున్న పక్షి జాతులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు నివాళి



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సొసైటీ ప్రతినిధులు

కశింకోట: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని కశింకోటలోని బీసీ బాలుర వసతి గృహంలో శనివారం ముందుగా నిర్వహించారు. అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలను పలువురు ప్రస్తుతించారు. వసతి గృహం సంక్షేమ అధికారి పి.నారాయణరావు, సొసైటీ అధ్యక్షుడు కె.వి.ఆర్.అంబేడ్కర్, దళిత ప్రతినిధులు ఊడిగల నరసింగరావు, ఎం.కామేశ్వరరావు, శివలంక సత్యనారాయణ, శివలంక జగ్గారావు, డి.సత్యారావు, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నాయకుల చేరిక

కశింకోట: మండలంలోని చింతలపాలెం గ్రామంలో టీడీపీకి చెందిన ఇద్దరు స్థానిక నాయకులు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఏఎస్ పేటలోని మలసాల రమణారావు నివాసంలో ఆయన సమక్షంలో పంద్రాని శేషుబాబు, దాసరి శ్రీను వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి రమణారావు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్, ఎంపీ బూడి ముత్యాల నాయుడి విజయానికి కృషి చేయాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. పార్టీలో చేరిన శేషుబాబు, శ్రీను మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో శ్రేణులకు మంచి గుర్తింపు, గౌరవాన్ని ఇస్తున్నారని, దీంతో పార్టీలో చేరామని పేర్కొన్నారు.

నివేదితకు నీరాజనాలు



81వ వార్డులో ప్రచారం చేస్తున్న మలసాల నివేదిత

- ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కుమార్ భార్య

అనకాపల్లి: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ భార్య నివేదితకు మహిళలు నీరాజనాలు పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటిస్తున్న ఆమెకు అపూర్వ స్వాగతం పలుకుతూ, ఆదరిస్తున్నారు. స్థానిక 81వ వార్డులో కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య, రాంబాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఆమె గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ప్రజలకు కరపత్రాలను అందజేస్తూ ఓటు అభ్యర్థించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాల కొనసాగింపునకు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మలసాల భరత్‌కుమార్, ఎంపీగా బూడి ముత్యాలనాయుడుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకుడు కాండ్రేగుల శ్రీరామ్, వార్డు ఇన్‌చార్జి పీలా శ్యామ్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, యల్లపు కృష్ణదేవరాయలు, బి. జగన్, దుర్గారావు, వై.శ్రీను, మల్లేష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి వ్యక్తి మృతి

కశింకోట: మండలంలోని బయ్యవరం-నరసింగబిల్లి రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే పట్టాల పక్కన 45 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం లభించినట్టు తుని రైల్వే పోలీసు స్టేషన్ ఇన్‌చార్జి ఎస్‌ఐ లోవరాజు తెలిపారు. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో రైలు నుంచి జారి పడి అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు. మృతుడి శరీరంపై నిక్కరు, లేత నాచు రంగు టీ షర్టు ఉన్నట్టు చెప్పారు. ఎడమ చేతిపై హిందీ అక్షరాలతో రాము అనే పచ్చబొట్టు ఉందని తెలిపారు. కుడి చేయి మొండి చేయిగా ఉందన్నారు. ఇవి తప్ప ఇక ఎటువంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. రెండు రోజుల కిందట ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నట్టు చెప్పారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని, వివరాల కోసం తమను గాని, 7674941459 అనే నంబర్‌లో గాని సంప్రదించాలని కోరారు.

గర్భిణులు, చిన్నారులకు టీకాలు



గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న ఏఎన్‌ఎం

కె.కోటపాడు: కె.అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఏఎన్‌ఎం బి.చిన్నమ్మలు గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఐదేళ్లలోపు 19 మంది చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. ఆకుకూరలతో పాటు బెల్లం, పప్పుదినుసులతో కూడిన పదార్థాలను గర్భిణులు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు వెంకటలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

అనకాపల్లి : మద్యం బాటిళ్లు తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ హెచ్‌సీ రామకృష్ణ తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలో తుమ్మపాల జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వెంకుపాలెం గ్రామానికి చెందిన మళ్ల సురేష్ 14 క్వార్టర్ మద్యం బాటిళ్లను తరలిస్తూ పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

దళిత వాడలను పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎం కమిటీ సభ్యులు

అనకాపల్లి : దళిత వాడలను పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అంబేడ్కర్ ఇండియా మిషన్ జిల్లా కార్యదర్శి గొంది అప్పారావు అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఏఐఎం ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూచౌక్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళిత పంచాయతీల అభివృద్ధికి కేటాయించాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి అప్పారావు, అధ్యక్షుడు చిన దేముడు, ఉపాధ్యక్షుడు భోగేష్, సభ్యులు వీరబాబు, మర్రి రాజు, రావాడ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం



పాల్గొన్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్మికులు



రొంగలివానిపాలెంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

- ప్రజలకు చేరువలో సేవలు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల
- పలు గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్మికులతో సమావేశం

అనకాపల్లి: గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులు అనే నినాదంతో పాలన సాగించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే చెందుతుందని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. జగనన్నను మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మండలంలోని కూండ్రం, రొంగలివానిపాలెం, వేటజంగాలపాలెం గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఇజీఎస్ కార్మికులతో శనివారం ఆయన మాట్లాడారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అందరికీ అందుబాటులో..

గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పనుల నిమిత్తం పట్టణాలకు పరిగెత్తాల్సి వచ్చేదని, దానివలన సమయంతో పాటు కొంత నగదు కూడా వెచ్చించాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుత పాలనలో గ్రామ సచివాలయాలు, ఆర్బీకే కేంద్రం, వెల్‌నెస్ సెంటర్‌ను గ్రామాల్లోనే ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలన ఇంటివద్దకే తీసుకురావడం జరిగిందన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సకాలంలో అందించారని చెప్పారు. రైతులకు కావాల్సిన విత్తనాలను, ఎరువులను గ్రామాల్లోనే ఆర్బీకే కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తోందన్నారు. వెల్‌నెస్ సెంటర్ ద్వారా గ్రామాల్లో రోగులకు సకాలంలో వైద్యం అందించడమే కాకుండా పెద్ద పెద్ద రోగాలకు ఇక్కడి వైద్యులు కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా చికిత్స అందిస్తున్నారన్నారు. మంచానికే పరిమితమైన రోగుల ఇంటివద్దకే వెళ్లి వైద్యులు సేవలందిస్తున్నారు. అన్ని విధాలుగా సేవలు అందుబాటులోకి తెస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పెదిశెట్టి గోవిందు, పార్టీ నేతలు సేనాపతి పెంటారావు, నక్కా ప్రభుకర్, బి.శ్రీను, రొంగలి అప్పలనాయుడు, నాగరాజు, మడక అప్పారావు, సాలాపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకాంక్షతో మళ్లీ జగనే సీఎం



బవులవాడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్



గోపాలపురంలో ప్రచారం చేస్తున్న గొర్లి సూరిబాబు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

అనకాపల్లి : బడుగు, బలహీన వర్గాల దీవెనలతో మరో రెండు మాసాల్లో జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. మండలంలోని బవులవాడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ వెంకట అప్పారావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాడి కుమార్, బొద్దపు ప్రసాద్, ముమ్మిన శ్రీనివాసరావు, ముత్యాల కన్నారావు, ఉప్పులూరి శ్రీనివాసరావు, అధికారి వెంకటరావు, కరణం నాయుడు, మడక వీరుబాబు, ముమ్మిన శ్రీను, సేనాపతి సూర్యారావు, నేమాల రమణాజీ, తూరిబిల్లి చంటి, తూరిబిల్లి శ్రీను, గాడి చిలుకు, బొద్దపు శ్రీను, జమాదుల రామకృష్ణ, ఎండి ముస్తఫా, పితాని మారేసు, పార్టీకి చెందిన గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గోపాలపురంలో..

మండలంలోని గోపాలపురం గ్రామ పంచాయతీ పరిధి సోములూరులో శనివారం రాత్రి గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల లక్ష్మి, వార్డు సభ్యులు బంటు శివనాయుడు, జెర్రిపోతుల రమణ, గొల్లవిల్లి వెంకట్, డి.అప్పలరాజు, జెర్రిపోతుల పైడిరాజు, కర్రి సోమునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



80వ వార్డులో ప్రచారం చేస్తున్న భరత్ సతీమణి నివేదిత

80వ వార్డులో..

పేదలు, పెత్తందారులకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని, పేద వర్గాల తరపున జగన్‌మోహన్‌రెడ్డి పోరాడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ సతీమణి నివేదిత అన్నారు. గవరపాలెం 80వ వార్డు పరిధిలో కార్పొరేటర్ కొణతాల నీలిమా భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కొణతాల మురళీకృష్ణ, కేఎం నాయుడు, ఆళ్ల నాగేశ్వరరావు, కాండ్రేగుల రాము, పెంటకోట సన్యాసినాయుడు, ఆళ్ల శంకర్, పెట్ల నాగేశ్వరరావు, మద్దాల సురేష్, కర్రి కిరణ్, విల్లూరి శివ సూరి తదితరులు పాల్గొన్నారు.



82వ వార్డులో ప్రచారం చేస్తున్న మందపాటి సునీత, నివేదిత

82వ వార్డులో..

82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత ఆధ్వర్యంలో గాంధీనగరంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు, పార్టీ నేతలు పలకా సత్యనారాయణ, కె.రవీంద్రనాథ్, కల్యాణ్, కడిమిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.